


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper






ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com



మంగళవారం 30- ఏప్రిల్ - 2024









POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

amazon prime video hungama.com MXPLAYER airtel xstream Vi

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM

సేవా భారత్

www.cinemaabazar.com

# సినిమా బజార్

Telugu Cinema Daily e Paper

seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 30- ఏప్రిల్ - 2024

## ఒకే పాటలో ముగ్గురు భామలతో..




ఒకేపాట.. ఒకే హీరో.. ఇద్దరు హీరోయిన్లు.. ఇది ఒకప్పుడైతే కామన్. ఇప్పుడు ఆ ట్రెండ్ లేదు. అయితే.. ప్రభాస్ కొత్త ట్రెండ్‌కి తెరలేపారు. ఆయన నటిస్తున్న 'రాజా సాబ్' సినిమాలో ఏకంగా ముగ్గురు భామలతో ఆడిపాడనున్నారు. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహనన్.. ఈ ముగ్గురూ ఒకే పాటలో ప్రభాస్‌తో స్టెప్పులేయనున్నారట. 'మిర్చి' తర్వాత ప్రభాస్ హీరోయిన్లతో స్టెప్పులేయలేదు. మారిన ఇమేజ్ కారణంగా ఆ తరహా సినిమాలకు దూరమయ్యారనే చెప్పాలి. ఇప్పుడు దర్శకుడు మారుతీ పుణ్యమా అని మళ్లీ 'మిర్చి' నాటి ప్రభాస్‌ను తెలుగు ప్రేక్షకులు చూడబోతున్నారని విశ్వసనీయ సమాచారం. అభిమానులతో ఈలలు వేయించే డాన్స్ మూమెంట్స్‌తో ఈ పాట ఉండనుందని తెలుస్తున్నది. పైగా ప్రభాస్ నటిస్తున్న తొలి కామెడీ హారర్ మూవీ 'రాజా సాబ్'. మారుతీ 'ప్రేమకథా చిత్రం' తరహాలో హారర్‌తో పాటు అద్భుతమైన కామెడీ కూడా ఇందులో ఉంటుందట. ప్రభాస్ లాంటి సూపర్‌స్టార్‌తో ఇలా కామెడీ హారర్ సినిమా తీయడం నిజంగా ప్రయోగమే అని చెప్పాలి. సంజయ్‌దత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడు.

## కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న 'ప్రసన్న వదనం' నిర్మాత జెఎస్ మణికంఠ



'దర్శకుడు అర్జున్ ఈ కథ చెప్పినప్పుడు ఎక్సయిటింగ్‌గా అనిపించింది. సుహాస్‌కి విభిన్నమైన కథలు బాగా నప్పుతాయి. ఇది ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్. ఇలాంటి కథ ఇండియాలో ఇప్పటివరకూ రాలేదని నా అభిప్రాయం' అంటున్నారు నిర్మాత జె.ఎస్.మణికంఠ. ఆయన నిర్మిస్తున్న చిత్రం 'ప్రస న్నవ దనం'. సుహాస్ కథానాయకుడు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ కథానాయికలు. అర్జున్ వై.కె దర్శకుడు. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత మణికంఠ విలేకరులతో ముచ్చటించారు. 'ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా సినిమా చేశాం. నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. బిజినెస్ పరంగా లాభాల్లో ఉన్నాం. అగ్రనిర్మాణ సంస్థలైన మైత్రీ, హొంబలే సినిమాని విడుదల చేయడం ఆనందంగా ఉంది' అని తెలిపారు మణికంఠ.దర్శకుడు అర్జున్ అద్భుతంగా వర్క్ చేసి, పకడ్బందీగా ఈ కథ రాశాడని ఆయన చెప్పారు. ఎవరు సలహాలు చెప్పినా తీసుకుం టాడని, సినిమాకు ఏది మంచో అదే చేస్తాడనీ, చెప్పిన దానికం టే గొప్పగా తీశాడని మణికంఠ తెలిపారు. 'సుహాస్ తెలుగు పరిశ్రమ కు దక్కిన అదృష్టం. ఇప్పుడు దర్శకులందరూ సుహాస్‌ని దృష్టిలో పెట్టుకొనే కథలు రాస్తున్నారు. నిర్మాత, దర్శకులను ఇబ్బందిపెట్టని క్రమశిక్షణ గల నటుడు సుహాస్. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు మణికంఠ. సాంకేతికంగా కూడా సినిమా నెక్స్ట్ లెవల్లో ఉంటుందని, తరువాతి సినిమా కూడా సుహాస్‌తోనే ఉంటుందని మణికంఠ తెలిపారు.

## 'ఆ ఒక్కటీ అడక్కు' అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ : డైరెక్టర్ మల్లి అంకం



'పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయి? ఆ ఎమో షన్స్‌ని కొందరు ఎలా క్యాష్ చేసుకుంటున్నారు? ఈ ప్రశ్నల కు వినోదాత్మక సమాధా నం మా 'ఆ ఒక్కటీ అడక్కు'. అందరూ కనెక్టయ్యే కంటెంట్ ఇది' అంటున్నారు దర్శకుడు మల్లి అంకం. ఆయన దర్శకు నిగా పరిచయం అవుతున్న చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. అల్లరి నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించారు. రాజీవ్ చిలక నిర్మాత. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మల్లి విలేకరులతో ముచ్చటించారు. 'పెళ్లి గురించి అందరూ తేలిగ్గా అడిగేస్తారు. కానీ తీసుకునే వాళ్లు దాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటారు. కుటుంబానికి కూడా అదో బాధ. ఆ ఉద్వేగాన్నే కామెడీతో చెప్పాం. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ సినిమాలో చూపించాం. పెళ్లి గురించి అడిగినప్పుడు హీరో చెప్పే సమాధానమే 'ఆ ఒక్కటీ అడక్కు" అని తెలిపారు మల్లి. నాలుగు సినిమాలతో బిజీగా ఉన్న నరేశ్, కామెడీ కథ అనేసరికి ముందు అంత ఉత్సాహం చూపించలేదని, అయితే కథ చెప్పడం మొదలుపెట్టాక, ఫస్టాఫ్ వినగానే 'మనం ఈ సినిమా చేస్తున్నాం' అనేసి షేక్ హ్యాండిచ్చారని, తను ఓకే చేసిన ప్రాజెక్టులను వెనక్కు నెట్టి మరీ ముందు ఈ సినిమా చేశారని, అంతలా ఈ కథ నరేశ్‌ని ఆకట్టుకుందని మల్లి చెప్పారు. 'ఫరియా అందంతో పాటు కామెడీ టైమింగ్ ఉన్న నటి. ఇందులో కథను మలుపుతిప్పే పాత్ర ఆమెది. అబ్బూరి రవిగారు మాటలు ఆకట్టుకునేలా ఉంటాయి. గోపీసుందర్ పాటలు అద్భుతంగా ఉంటాయి. ఈ కథకు కావాల్సిన బడ్జెట్‌ని సమకూర్చి, సినిమా బాగా రావడానికి కారకులు మా నిర్మాత రాజీవ్ చిలకగారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను' అన్నారు. మల్లి అంకం.




## మే 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న ఆనంద్ దేవరకొండ మూవీ "గం..గం..గణేశా"



"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవర కొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఇవాళ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు మేకర్స్. మే 31న "గం..గం..గణేశా" సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. "గం..గం..గణేశా" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. కొండ అంచున నిలబడి ఉన్న హీరో ఆనంద్ గన్ ఫైర్ చేసినప్పుడు ఆ గన్ నుంచి గులాబి రేకలు వస్తున్నట్లు పోస్టర్ డిజైన్ చేశారు. సరికొత్త కంటెంట్ తో ఈ సమ్మర్ లో అన్ని వర్గాల ఆడియెన్స్ ను "గం..గం..గణేశా" ఎంటర్ టైన్ చేయనుంది.